మండే టెస్ట్ పాసైన ధనుష్ 'రాయన్' సినిమా.. నాలుగు రోజుల కలెక్షన్లు ఇవే

రాయన్ సినిమాకు కలెక్షన్ల వర్షం కురుస్తోంది. నాలుగో రోజైన సోమవారం కూడా ఈ సినిమా మంచి వసూళ్లను సాధించింది. దీంతో వసూళ్లు స్టడీగా ఉండే అవకాశం ఉంది.మండే టెస్ట్ పాసైన ధనుష్ 'రాయన్' సినిమా.. నాలుగు రోజుల కలెక్షన్లు ఇవేరాయన్ సినిమా భారీ హిట్ దశగా ముందుకు సాగుతోంది. ధనుష్ దర్శకత్వం వహించి హీరోగా నటించిన సినిమా జూలై 26వ తేదీన రిలీజైంది. ముందుగా కాస్త మిక్స్ టాక్ వచ్చినా.. బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్ అందుకుంది. తొలి వీకెండ్‌లో భారీ వసూళ్లను దక్కించుకుంది. సోమవారం కూడా మంచి వసూళ్లే దక్కించుకుంది. రాయన్ చిత్రం నాలుగు రోజుల్లో ఎంత కలెక్షన్లను సాధించిందంటే..కలెక్షన్లు ఇలా..యాక్షన్ థ్రిల్లర్ చిత్రం రాయన్ నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.87.65 కోట్ల గ్రాస్ కలెక్షన్లను దక్కించుకుంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించింది. కలెక్షన్ల లెక్కతో ఓ పోస్టర్‌ను సోషల్ మీడియాలో నేడు (జూలై 30) పోస్ట్ చేసింది.మండే టెస్ట్ పాస్‌సాధారణంగా సినిమాలకు రిలీజ్ తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా కీలకంగా ఉంటుంది. చాలా వరకు క్రేజ్ ఉన్న సినిమాలకు ఫస్ట్ వీకెండ్ మంచి కలెక్షన్లే వస్తాయి. అయితే, ఆ తర్వాత మండే వచ్చే వసూళ్లను బట్టే ట్రెండ్ అర్థమవుతోంది. ఈ విషయంలో

రాయన్ చిత్రం దాదాపు మండే టెస్ట్ పాసైనట్టే చెప్పొచ్చు. నాలుగో రోజైన సోమవారం ఈ మూవీకి రూ.12కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి.రాయన్ మూవీకి తొలి మూడు రోజుల్లో దాదాపు రూ.75కోట్ల వసూళ్లు వచ్చాయి. ధనుష్?కు ఇదే బిగ్గెస్ట్ వీకెండ్ ఓపెనింగ్?గా నిలిచింది. సోమవారం కూడా బాక్సాఫీస్ వద్ద నిలదొక్కుకోవటంతో ఈ చిత్రానికి కలెక్షన్లు స్టడీగా ఉండే అవకాశం ఉంది. త్వరగానే ఈ చిత్రం రూ.100 కోట్ల కలెక్షన్లు దాడటం ఖాయంగా కనిపిస్తోంది. ధనుష్?కు హీరోగా ఇది 50వ సినిమా కావడం, ఆయనే దర్శకత్వం వహించడం మరింత ప్రత్యేకంగా ఉంది. డైరక్టర్‌గా ఆయనకు ఇది రెండో చిత్రం.రాయన్ సినిమా తమిళంతో పాటు తెలుగులోనూ థియేటర్లలో రిలీజ్ అయింది. ఈ మూవీకి తమిళనాడులోనే ఇప్పటి వరకు సుమారు రూ.40 కోట్ల వసూళ్లు వచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లో రూ.9కోట్ల కలెక్షన్లను దాటింది. దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాల్లోనూ మంచి కలెక్షన్లు వస్తున్నాయి ఓవర్సీస్‌లో రూ.25 కోట్ల వరకు వసూళ్లు రాబట్టింది.రాయన్ చిత్రంలో ధనుష్ సోదరులుగా తెలుగు హీరో సందీప్ కిషన్, సందీప్ కిషన్, కాళి దాసు జయరాం నటించారు. దుషరా విజయన్ సోదరి పాత్ర పోషించారు. రివేంజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని ధనుష్ తెరకెక్కించారు. ఈ మూవీకి నటీనటుల పర్ఫార్మెన్స్ హైలైట్‌గా నిలిచింది. యాక్షన్ సీక్వెన్సులు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. కథలో కొత్తదనం లేకపోయినా ధనుష్ తెరకెక్కించిన తీరు మెప్పిస్తోంది. ఈ చిత్రంలో అపర్ణా బాలమురళి, ఎస్‌జే సూర్య, శరవణన్, సెల్వ రాఘవన్, ప్రకాశ్ రాజ్ కూడా కీరోల్స్ చేశారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఆర్ రహమాన్ సంగీతం అందించారు. సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించింది.మహేశ్ బాబు ప్రశంసలురాయన్ చిత్రంపై టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసలు కురిపించారు. ధనుష్ నటన, దర్శకత్వం అద్భుతంగా ఉన్నాయని ట్వీట్ చేశారు. ఎస్‌జే సూర్య, సందీప్ కిషన్, ప్రకాశ్ రాజ్ సహా నటీనటులందరూ సూపర్ పర్ఫార్మెన్స్ ఇచ్చారని పేర్కొన్నారు.

ఇంప్రెసివ్‌గా టీజర్..

కీర్తి సురేశ్ రఘు తాతా టీం కొత్త అప్‌డేట్

నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ నటిస్తోన్న తాజా చిత్రాల్లో ఒకటి రఘు తాతా సుమన్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే గ్లింప్స్ విడుదల చేయగా నెటిజన్లను ఆకట్టుకుంటోంది. చాలా రోజుల తర్వాత కీర్తిసురేశ్ టీం మూవీ సెన్సార్ అప్‌డేట్ షేర్ చేసింది. రఘుతాతా చిత్రానికి యూ సర్టిఫికెట్ జారీ చేసిందని తెలియజేశారు మేకర్స్. ట్రైలర్ లాంచ్‌పై కూడా క్లారిటీ ఇవ్వనున్నట్టు తెలియజేశారు.కీర్తి సురేశ్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ క్యాడెట్ శిక్షణ పొందుతున్న సీన్లతో షురూ అయిన టీజర్‌లో %చీజజ% మాస్టర్ హిందీలో శిక్షణ ఇస్తుండగా.. నాకు హిందీ రాదు తమిళంలో చెప్పండి సార్ అంటోంది కీర్తిసురేశ్. హిందీ పరీక్ష రాస్తేనే ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది అంటే దాన్ని కీర్తి సురేశ్ తిరస్కరిస్తుంది. రఘుతాతా తమిళ ప్రజలపై హిందీని రుద్దడం చుట్టూ తిరుగనున్నట్టు టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.

చిరు అంకుల్ రావడం ఆశ్చర్యం కలిగించింది

చిరు అంకుల్ ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీతోపాటు తన తొలి మ్యాచ్ కు రావడం తనకు ఆశ్చర్యం కలిగించిందని బ్యాడ్మింటన్ స్టార్ పీవీ స్టార్ అనడం విశేషం. మెగా ఫ్యామిలీ ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీకి వెళ్లిన విషయం తెలిసిందే.ఈసారి పారిస్ ఒలింపిక్స్ 2024 ఓపెనింగ్ సెర్మనీ తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా నిలిచింది. ఎందుకంటే ఈ ఈవెంట్లో టాలీవుడ్ మెగా ఫ్యామిలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిరంజీవితోపాటు రామ్ చరణ్, అతని భార్య ఉపాసన కూడా ఈ ఈవెంట్ కు వెళ్లిన విషయం తెలిసిందే. అయితే ఈవెంట్ తర్వాత మెగా ఫ్యామిలీని కలిసిన బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.చిరు అంకుల్ ఆశ్చర్యపరిచాడుమెగాస్టార్ చిరంజీవి ఓపెనింగ్ సెర్మనీతోపాటు తన తొలి మ్యాచ్ చూడటానికి రావడం గురించి పీవీ సింధు ప్రస్తావిస్తూ.. చిరు అంకుల్ అనడం విశేషం. వాళ్ల ఫ్యామిలీతో ఆమె ఫొటోలు కూడా దిగింది. వాటిని తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆ ఫొటోలకు సింధు పెట్టిన క్యాప్షన్ కూడా ఆసక్తికరంగా ఉంది."పారిస్ ఒలింపిక్స్ లో నా తొలి మ్యాచ్ కు చిరు అంకుల్, చిన్ని కారా సహా మొత్తం ఫ్యామిలీ నాకు లవ్లీయెస్ట్ సర్‌ప్రైజ్. చిరు అంకుల్ లాగా ఈ ప్రపంచంలో క్లాస్, గ్రేస్, ఛార్మ్ ఉన్న వ్యక్తులు చాలా తక్కువ మంది ఉంటారు. సినిమాలో అత్యంత గౌరవనీయుడైన యాక్టర్ బహుశా ఆయనే. ఆయనలాగా మరెవరూ లేరు. ఉప్సీ, చరణ్, చిరు అంకుల్, సురేఖ ఆంటీ మీరంతా చాలా స్పెషల్" అని పీవీ సింధు క్యాప్షన్ పెట్టింది.మెగా ఫ్యామిలీతో సింధుమ్యాచ్ తర్వాత చిరు ఫ్యామిలీతో సింధు ప్రత్యేకంగా ఫొటోలు దిగింది. అందులో చిరంజీవితో కలిసి నడుస్తూ అతడు వేసిన జోక్ కు సింధు నవ్వడం కూడా చూడొచ్చు. ఈ ఇద్దరూ ఇండియన్ ఫ్లాగ్ పట్టుకొని నడిచారు. సింధు చేసిన పోస్టుకు ఉపాసన స్పందిస్తూ.. అక్కడికి వెళ్లడం చాలా బాగా అనిపించింది అని అనడం విశేషం. రామ్ చరణ్ పెట్ డాగ్ రైమ్ పేరుతో ఉన్న ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లోనూ సింధుతో చెర్రీ ఉన్న వీడియోను షేర్ చేశారు."పీవీ సింధు అక్క.. ఇవాళ్టి మ్యాచ్ చించేశావ్.. ఆల్ ద బెస్ట్" అనే క్యాప్షన్ తో ఈ పోస్ట్ చేశారు. అందులో చరణ్ తన కుక్క రైమ్ ను ఎత్తుకోగా.. సింధు దానితో ఆడుకోవడం చూడొచ్చు. పారిస్ ఒలింపిక్స్ తొలి మ్యాచ్ లో సింధు గెలిచి శుభారంభం చేసింది. ఇప్పటికే వరుసగా రెండు ఒలింపిక్స్ లో మెడల్స్ గెలిచి చరిత్ర సృష్టించిన సింధు.. ఇప్పుడు హ్యాట్రిక్ మెడల్స్ పై కన్నేసింది.మెగా ఫ్యామిలీ వెకేషన్పారిస్ ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీ, సింధు మ్యాచ్ చూసే ముందు మెగా ఫ్యామిలీ లండన్ లో వెకేషన్ ఎంజాయ్ చేసింది. చిరంజీవితోపాటు అతని భార్య సురేఖ, రామ్ చరణ్, అతని భార్య ఉపాసన, చిన్నారి క్లిన్ కారా కలిసి ఈ వెకేషన్ కు వెళ్లారు. లండన్ లో హాలీడే, తర్వాత ఒలింపిక్స్ లో దిగిన ఫొటోలను చిరంజీవి కూడా తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేశాడు.ప్రస్తుతం చిరు తన నెక్స్ట్ మూవీ విశ్వంభర షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. అటు చరణ్ మాత్రం గేమ్ ఛేంజర్ మూవీ చేస్తున్నాడు. ఇక ఆగస్ట్ 22న పుట్టిన రోజు జరుపుకోబోతున్న చిరంజీవికి బర్త్ డే గిఫ్ట్ గా అతని సూపర్ హిట్ మూవీ ఇంద్ర రీరిలీజ్ కాబోతోంది.

1,000 మంది ఆర్టిస్టులతో భారీగా క్లైమాక్స్..

ఒక్క సీక్వెన్స్ కోసం ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారంటే

నందమూరి కల్యాణ్ ప్రస్తుతం చేస్తున్న సినిమా విషయంలో ఓ అప్?డేట్ బయటికి వచ్చింది. ఈ సినిమా క్లైమాక్స్ షూటింగ్ 1000 మంది ఆర్టిస్టులతో అత్యంత భారీగా రూపొందింది. ఈ క్లైమాక్స్‌కు ఎంత బడ్జెట్ అయిందో కూడా సమాచారం బయటికి వచ్చింది.హీరో నందమూరి కల్యాణ్ రామ్ రెండేళ్ల కిందట బింబిసార చిత్రంతో బ్లాక్‌బస్టర్ సాధించారు. తన కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత గతేడాది అమిగోస్ నిరాశపరిచింది. గతేడాది చివర్లోనే దెవిల్ చిత్రంతో కల్యాణ్ రామ్ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ మూవీకి పాజిటివ్ టాకే వచ్చినా కలెక్షన్లు పెద్దగా రాలేదు. ప్రస్తుతం ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో కల్యాణ్ రామ్ ఓ యాక్షన్ థ్రిల్లర్ సినిమా చేస్తున్నారు. ఇది భారీ బడ్జెట్?తోనే రూపొందుతోంది. తాజాగా ఈ ఎన్‌కేఆర్21 సినిమా క్లైమాక్స్ షూటింగ్ పూర్తయింది. దీనికి భారీగానే ఖర్చు పెట్టారు మేకర్స్.క్లైమాక్స్ కోసం భారీ సెట్ఎన్‌కేఆర్ 21 క్లైమాక్స్ షూటింగ్ పూర్తయిందని మూవీ టీమ్ వెల్లడించింది. హైదరాబాద్ శివార్లలో సుమారు 30 రోజుల పాటు క్లైమాక్స్ సీక్వెన్స్ చిత్రీకరణ జరిగింది. ఈ క్లైమాక్స్ భారీగా

రూపొందింది.

దీని కోసం విశాలమైన ప్రదేశంలో భారీ సెట్ వేశారు. ఈ సెట్‌ను బ్రహ్మకడలి డిజైన్ చేశారు. క్లైమాక్స్ కోసం కల్యాణ్ రామ్ కొన్ని రిస్కీ స్టంట్స్ కూడా చేశారని సమాచారం. 1,000 మంది.. రూ.8కోట్లుక్లైమాక్స్ సీక్వెన్స్‌ను సుమారు 1000 మంది ఆర్టిస్టులతో భారీగా చిత్రీకరించారు మేకర్స్. సుమారు నెల రోజుల పాటు సాగిన ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ కోసం రూ.8కోట్ల భారీ బడ్జెట్ ఖర్చయింది. సినిమాకు ఇది ముఖ్యమైన అట్రాక్షన్?గా ఉంటుందని టాక్. క్లైమాక్స్‌కే ఇంత భారీస్థాయిలో ఖర్చు చేయటంతో ఎలా ఉంటుందోననే క్యూరియాసిటీ పెరిగిపోయింది.ఎన్‌కేఆర్ 21 చిత్రంలో సీనియర్ నటి విజయశాంతి కీలక పాత్ర చేస్తున్నారు. ఐపీఎల్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. సోహేలీ ఖాన్, సయీ మంజ్రేకర్, శ్రీకాంత్ కీరోల్స్ పోషిస్తున్నారు. మొత్తంగా భారీ స్థాయిలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. కల్యాణ్ రామ్ కెరీర్లోనే అత్యధిక బడ్జెట్ చిత్రంగా ఉండనుంది. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ మూవీకి అజ్నీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా.. వెంకయ్య చౌదరి సినిమాటోగ్రాఫర్‌గా ఉన్నారు. టెక్నికల్‌గా ఈ చిత్రం గ్రాండ్‌గా ఉండేలా దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్నారని తెలుస్తోంది. ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానుంది.కల్యాణ్ రామ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ జూలై 5వ తేదీన ఎన్‌కేఆర్21 నుంచి ఫస్ట్ లుక్ వచ్చింది. రగెడ్ లుక్?లో చేతితో అగ్గితో కల్యాణ్ రామ్ లుక్ అదిరిపోయింది. మాస్ యాక్షన్‌తో ఈ చిత్రం ఉండనుందని అర్థమైపోయింది.

రాంచరణ్ ల్యాండ్ మార్క్ మూవీ మగధీర ఏ 15 ఇయర్స్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమకున్న స్థానం గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. టాలీవుడ్ డైరెక్టర్లు, హీరోలు తెలుగు సినిమా ఖ్యాతిని ఇండియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా తమ సినిమాలతో చాటిచెప్పారు. తెలుగు సినిమా రేంజ్‌ను పెంచిన చిత్రాల్లో టాప్‌లో ఉంటుంది మగధీర ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రాంచరణ్, కాజల్ అగర్వాల్ హీరోహీరోయిన్లుగా నటించిన

ఈ చిత్రం 2009 జులై 30న విడుదలైంది.మగధీర నేటితో సక్సెస్‌ఫుల్‌గా 15 ఏండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ అరుదైన సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు మూవీ లవర్స్, అభిమానులు. రాంచరణ్‌కు పాన్ ఇండియా ఇమేజ్ క్రియేట్ చేయడమే కాకుండా.. కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయింది. సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీ చరిత్రలో రెండు సంవత్సరాలుగా ఏకధాటిగా ఒకే థియేటర్‌లో స్క్రీనింగ్ అయిన అత్యంత అరుదైన ఫీట్‌ను (730 రోజులు) మగధీర నమోదు చేయడం విశేషం.గీతాఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్, బీవీఎస్ఎన్ ప్రసాద్ రూ.40 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. బాక్సాఫీస్ రూ.128 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. దివంగత నటుడు రియల్ స్టార్ శ్రీహరి, దేవ్‌గిల్, సునీల్, రావు రమేశ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

అల్లు అర్జున్, ప్రభాస్‌తో పోటీపడతాడా

ఇద్దరూ పాన్ ఇండియా హీరోలే.. ఇద్దరూ యూత్‌లో క్రేజీ కథానాయకులే.. అయితే ఒకేసారి ఈ ఇద్దరూ పోటీపడితే.. ఇద్దరి సినిమాలు ఒకే నెలలో వస్తే ఎలా వుంటుంది ఎస్..త్వరలో అలాంటి పోటీ ఈ మధ్య వుంటుదేమోనని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు ట్రేడ్ విశ్లేషకులు. అల్లు అర్జున్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న చిత్రం పుష్ప-2. మైత్రీ మూవీ మేకర్స్ అండ్ సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తోంది.అల్లు అర్జున్-సుకుమార్ కలయికలో రూపొంది ఘనవిజయం సాధించిన పుష్ప దిరైజ్‌కు ఇది సీక్వెల్. అయితే మొదట్లో ఈచిత్రాన్ని ఆగస్టు 15న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు నిర్మాతలు. అయితే షూటింగ్, అండ్ పోస్ట్ ప్రొడక్షన్ బ్యాలెన్స్‌గా వుండటంతో డిసెంబర్ 6న విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే తాజాగా ఈ చిత్రం మళ్లీ ఏప్రిల్ 10, 2025కు పోస్ట్ పోన్ అయ్యిందని ఊహగానాలు వినిపించాయి.

ముఖ్యంగా నార్త్ ఇండియాలో ఈ చిత్రం విడుదల ఏప్రిల్‌కు వాయిదా పడినట్లుగా ప్రచారం అవుతోంది. అయితే తాజాగా ప్రభాస్ మరో పాన్ ఇండియా చిత్రం రాజాసాబ్ గ్లింప్స్‌తో విడుదల చేయడంతో పాటు విడుదల తేదిని కూడా ప్రకటించారు నిర్మాతలు.మారుతి దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం విడుదల ఏప్రిల్ 10న వుంటుందని ప్రకటించారు.

ఒక్కరోజే మరో కోటి రాబట్టిన కల్కి 2898 ఏడీ- కోట్లల్లో లాభాలు

33 రోజుల కల్కి కలెక్షన్స్ ఇవే!

ప్రభాస్, దీపికా పదుకొణె నటించిన కల్కి 2898 ఏడీ సినిమా విడుదలైన ఐదు వారాలు దాటిన కూడా మంచి కలెక్షన్స్‌తో దూసుకోపోతోంది. ఈ నేపథ్యంలో 33వ రోజున కల్కి కలెక్షన్స్ వసూళ్లు ఎన్నని చూస్తే.. రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ కల్కి 2898 ఏడీ బాక్సాఫీస్ వద్ద ఇప్పటికీ సత్తా చాటుతూనే ఉంది. జూన్ 27న వరస్డ్ వైడ్‌గా విడుదలైన కల్కి మూవీ ఐదు వారాలకు చేరుకుంది. అయినప్పటికీ జోరుగా కలెక్షన్స్ రాబడుతోంది.తెలుగు వెర్షన్‌కుకల్కి 2898 ఏడీ సినిమా 33వ రోజున అంటే ఐదో సోమవారం రోజున ఇండియాలో రూ. కోటి ఐదు లక్షలు రాబట్టింది. వీటిలో తెలుగు వెర్షన్ నుంచి రూ. 54 లక్షలు, హిందీ బెల్ట్ నుంచి రూ. 45 లక్షలు, తమిళం నుంచి రూ. 3 లక్షలు, కర్ణాటక నుంచి రూ. లక్ష, మలయాళం నుంచి రూ. 2 లక్షలు మాత్రమే వసూలు చేసింది. అయితే, 33వ రోజున తెలుగు వెర్షన్‌కు భారీగా కలెక్షన్స్ వచ్చాయి.కలెక్షన్స్ తగ్గేదేలే..అయితే, గత వారం రోజుల కలెక్షన్స్ చూస్తే మాత్రం

33వ రోజున ఇండియాలో కలెక్షన్స్ తగ్గినట్లు చెప్పుకోవాలి. అలా 73.75 శాతం కలెక్షన్స్ తగ్గాయి. 32వ రోజున నాలుగు కోట్లు కొల్లగొట్టిన కల్కి మూవీ అంతకుముందు రోజున రూ. 2.9 కోట్లు రాబట్టింది. ఏమైనా గానీ 33వ రోజున కూడా కోటి రూపాయలు కలెక్ట్ చేసి బాక్సాఫీస్ కలెక్షన్లలో తగ్గేదేలే అంటోంది ప్రభాస్ కల్కి 2898 ఏడీ మూవీ.హిందీ నుంచే ఎక్కువగాఇక మొత్తం 33 రోజుల్లో ఇండియాలో కల్కి 2898 ఏడీ సినిమాకు రూ. 633.05 కలెక్షన్స్ వసూలు అయ్యాయి. వాటిలో తెలుగు నుంచి రూ. 282.35 కోట్లు వస్తే హిందీ వెర్షన్ నుంచి అత్యధికంగా రూ. 285.2 కోట్ల కలెక్షన్స్ రావడం విశేషం. అలాగే కర్ణాటక నుంచి రూ. 5.71 కోట్లు, తమిళం నుంచి రూ. 35.8 కోట్లు, మలయాళ వెర్షన్‌కు రూ. 23.99 కోట్లు వసూలు అయ్యాయి. 33 రోజుల్లో ఇండియా వైడ్‌గా చూస్తే హిందీ నుంచే ఎక్కువగా నెట్ కలెక్షన్స్ వచ్చాయి. 150 కోట్లకుపైగా ప్రాఫిట్అయితే, కల్కి గ్రాస్ డొమెస్టిక్ కలెక్షన్స్ మాత్రం రూ. 754.14 కోట్లు అని ట్రేడ్ వర్గాలు ప్రకటించాయి. అలాగే ప్రపంచవ్యాప్తంగా కల్కి సినిమాకు రూ. 1042.75 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు సమాచారం. ఇక రూ. 372 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో బాక్సాఫీస్ బరిలోకి దిగిన కల్కి 2898 ఏడీ సినిమా అది పూర్తి చేసి ఇప్పటికీ రూ. 159.27 కోట్ల లాభాలు అర్జించింది. దీంతో బాక్సాఫీస్ వద్ద కూడా కల్కి సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది.34వ రోజున 15 లక్షలుఇదిలా ఉంటే, ప్రస్తుతం అయిన బుకింగ్స్, పలు రిపోర్ట్స్ ప్రకారం కల్కి 2898 ఏడీ సినిమాకు మంగళవారం అంటే 34వ రోజున రూ. 15 లక్షల వసూళ్లు రానున్నట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com